# దర్శన సాహిత్యం

అపొకలిప్సిస్ అనే గ్రీకు పదానికి ప్రత్యక్షత లేక తెరతీయడమని అర్థం.పాత నిబంధనలోని దానియేలు గ్రంథం, క్రొత్త నిబంధనలోని ప్రకటన గ్రంథం ప్రత్యక్షతల గురించి తెలియ జేస్తాయి. ప్రత్యక్షతలను వివరించే యితర గ్రంథాలు యూదు సాహిత్యలోనూ క్రైస్తవ సాహి త్యంలోనూ మరెన్నొవున్నాయి. వీటికి తోడు బైబిల్లోని యితర గ్రంథాల్లో కూడ ప్రత్యక్షతల వివరణ వుంది.

దర్శన సాహిత్యం అంటే ఏమిటి? పరలోకవాసులు తెలియజేసే ఆత్మసంబంధమైన వాస్త వాలను మనుషులు గ్రహించగలిగేలా వాటిని సాదృశ్యాల ద్వారా దర్శనం ద్వారా తెలియ జేసే వృత్తాంతాలే ఈ దర్శన సాహిత్యం . దేవుడు మనుషులకు వెల్లడి జేయాలనుకున్న వాస్త వాలను గ్రహించగల జ్ఞానాన్ని ఆయన వారికి దర్శనాల ద్వారా (లేక కలల ద్వారా) అనుగ్ర హిస్తాడు. ఈ దర్శన భావాలను గ్రహించడం కష్టం గనుక దేవదూతలు పలుమార్లు వీటి భావాన్ని వివరించారు.

ప్రత్యక్షతలను వివరించే భవిష్యద్దర్శనాలు దేవుని గురించి మానవజీవితంలోని సంఘటన ల గురించి ఆత్మసంబంధమైన విషయాల గురించి నిగూఢమైన విషయాలను తెలియజేస్తాం య. ఈ దర్శనాలు మానవ చరిత్రను విడమర్చి చెబుతాయి. మరణం తర్వాత ఏం జరుగు తుందో వెల్లడి చేస్తాయి. మనుషుల మీదకు రాబోయే దేవుని తీర్పు గురించి చెబుతాయి.

దేవుని తీర్పులో ప్రధానమైన అంశం మంచి చెడుల మధ్య జరిగే తుది పోరాటం. ఈ అంతిమ పోరాటంలో దేవుడు దుష్ట శక్తులన్నిటిని శాశ్వతంగా ఓడించి న్యాయం కనికరాలతో నిండిన లోకాన్ని ఆవిష్కరిస్తాడు. ప్రకటన 20-22 అధ్యాయాలు చూడండి.
బైబిల్లో చాల చోట్ల ప్రత్యక్షతలు కన్పిస్తాయి. అప్పుడప్పుడూ దేవుడు మనుషులకు తెలియజే సిన దర్శనాలను ఆయన వలన స్ఫూర్తి పొందిన మనుషులే వివరించవలసి వుంటుంది (ఆది 40,41 అధ్యామాల్లో యోసేపు లాగా) యోసేపు కలల భావాలను వివరించగలడని ఈజీప్టు రాజు అన్నప్పుడ యోసేపు -అది నావలన కాదు, దేవుడే ఫరోకు క్షేమకరమైన ఉత్తర మిచ్చునని ఫరోతో చెప్పాడు (ఆది 41:16) యెరూషలేం ప్రజల ఉపయోగార్థం, యోహోవా జెకర్యాకు సాదృశ్యాలతో నిండిన ఎనిమిది దర్శనాలను తెలియ జేశాడు (జెకర్యా 1-6).

ప్రత్యక్షతలను వివరించే భవిష్యద్దర్శన సాహిత్యం ప్రవచన రూపంలోనూ పద్యరూపంలో నూ వుంటుంది. ఈ రచనలు ప్రవచనంలాగా దేవుని ప్రజలకు సంభవించబోయే సంఘటన

లను రానున్న తీర్పుదినం గురించి తెలియజేస్తాయి. పద్యంలాగా చిహ్నాలను సాదృశ్యాల నుపయోగించి మరే విధంగానూ వర్ణించనలవికాని వాస్తవాలను వివరిస్తాయి.

అయితే, ప్రత్యక్షతలు వేరు, ప్రవచనాలు వేరు. ప్రవక్తలు సమకాలీన చరిత్రను పరిశీలించి ఈ యా సందర్భాల్లో యెహోవా వారికి సెలవిచ్చిన సందేశాలను ప్రవచించారు. ఈ ప్రవచ నాలు భవిష్యత్ కాలంలో జరిగే సంఘటనలను ముందుగా చెప్పినప్పటికీ పలుమార్లు యివి ఇశ్రాయేలు మతాన్ని సంస్కరించే హెచ్చరికలనే ఇశ్రాయేలు ప్రజలు బీదలకు దోపిడికి గురైన వారికి సహాయం చేయాలనే అభ్యర్థనలను కూడ తెలియజేశాయి.

మరో కోణం నుంచి చూస్తే దీర్ఘదర్శులు ప్రవక్తలు సమకాలీన ప్రపంచాన్ని పట్టించుకోరు. దేవుడు తమకు చూపించే దర్శనాల ద్వారా యుగాంతాన్ని పరలోకసంబంధమైన సంగతుల ను చూస్తారు. అప్పుడప్పుడూ వారు గ్రహించలేని సంగతులను వారికి దేవదూతలు వివరి స్తూంటారు. దానియేలు 7-12 అధ్యామాల్లో రాత్రివేళ దానియేలుకు కలిగిని దర్శనాలను దేవదూత వివరించాడు.

భవిష్యద్దర్శనాలు ప్రధానంగా రెండు రకాలు. మానవ చరిత్రను గ్రహించే జ్ఞానాన్ని సర్వ సృష్టిని గురించి దేవుని గూఢమైన ఉద్దేశాలను ఆయన తుది ప్రణాళికలను గ్రహించే దర్శ నాలు ఒక రకం. ఉదాహరణకు, దానియేలు గ్రంథం పదవ అధ్యాయంలో యుగాంతంలో సంభవించే సంఘటనలను గబ్రియేలు దూత దానియేలుకు తెలియజేశాడు (దానియేలు 10:14).